ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 07.08.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. తమ ప్రభుత్వం రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల ప్రయోజనాలపై ఎప్పుడూ రాజీపడదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. న్యూఢిల్లీలో 11వ జాతీయ చేనేత దినోత్స వేడుకలలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రతిభావంతులైన చేనేతకారులకు జాతీయ పురస్కారాల అందజేస్తున్నారు.
3. బీహార్ లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ అంశంపై ప్రతిపక్ష ఎంపీల నిరసనతో లోక్‌సభ మధ్యాహ్నం 12 గంటల వరకు, రాజ్యసభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడ్డాయి.
4. ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ఎన్నికల సంఘం నామినేషన్ల ప్రక్రియకు ఈరోజు నోటిఫికేషన్ జారీ చేసింది.

------------------------

**FUR REV PM - CENTENARY CONFERENCE**

తమ ప్రభుత్వం రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల ప్రయోజనాలపై ఎప్పుడూ రాజీపడదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన ఎం.ఎస్. స్వామినాథన్ శతాబ్ది అంతర్జాతీయ సదస్సులో ప్రసంగిస్తూ... రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని చెప్పారు. రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయంపై ఖర్చును తగ్గించడంపై ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. దేశ పురోగతికి పునాదిగా రైతుల బలాన్ని ప్రభుత్వం గుర్తించిందని మోదీ చెప్పారు.

**బైట్ - నరేంద్ర మోదీ**

ఈనాడు భారత్ పాలు, పప్పుధాన్యాలు, జనపనార ఉత్పత్తిలో ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉందని ప్రధానమంత్రి చెప్పారు. గత సంవత్సరం భారత్ అత్యధిక ఆహార ధాన్యాల ఉత్పత్తిని నమోదు చేసిందని అన్నారు. ఆహార ఉత్పత్తిలో దేశానికి స్వావలంబన సమకూర్చడానికి డాక్టర్ స్వామినాథన్ - ఉద్యమానికి నాయకత్వం వహించారని అన్నారు. వ్యవసాయ శాస్త్రంలో డాక్టర్ స్వామినాథన్ చేసిన కృషికి విస్తృతంగా ప్రశంసలు పొందుతున్నారని అన్నారు. నేటికీ దేశ వ్యవసాయ రంగంలో ఆయన విధానాలను అనుసరిస్తున్నారని ప్రధానమంత్రి చెప్పారు. వాతావరణానికి తట్టుకునే పంటల రకాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, వేడిని తట్టుకునే పంటలపై దృష్టి పెట్టాలని మోదీ పునరుద్ఘాటించారు.

**బైట్ - నరేంద్ర మోడీ**

**NSD**

---------------------------

**PREZ-HANDLOOM DAY**

జాతీయ చేనేత దినోత్స వేడుకలు న్యూఢిల్లీలో జరుగుతున్నాయి. ఈ వేడుకలకు అధ్యక్షత వహిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేనేత ,జౌళీ రంగంలో ప్రతిభావంతులైన నేతకారులకు జాతీయ పురస్కారాలు అందజేస్తున్నారు. జౌళీ మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం భారత చేనేత రంగానికి దేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు, సాంస్కృతిక గుర్తింపును అందిస్తుంది. కేంద్ర జౌళీ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్, ఆ శాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గరిటా, కార్యదర్శి నీలమ్ షమిరావ్ తో పాటు దేశ వ్యాప్తం నుంచి 650 మంది - చేనేత కార్మికులు, విదేశీ కొనుగోలుదారులు, ప్రముఖ వ్యక్తులు, ఎగుమతిదారులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

**NSD**

---------------------------

**REV. MEA-US TARIFF**

భారత్ పై అమెరికా 25 శాతం అదనపు సుంకాన్ని విధించడాన్ని అన్యాయమైన, అసమంజసమైన చర్య అని భారత్ పేర్కొంది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి భారత్ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. భారత్, రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోవడాన్ని - అమెరికా ఇటీవల లక్ష్యంగా చేసుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఈ దిగుమతులు మార్కెట్ అంశాలపై ఆధారపడి ఉన్నాయనీ, భారత్ లోని 1.4 బిలియన్ల ప్రజలకు ఇంధన భద్రతను కల్పించే లక్ష్యంతోనే చేశామని, అలాగే ఈ అంశాలపై భారత్ ఇప్పటికే తన వైఖరిని స్పష్టం చేసిందని కూడా మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

---------------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

--------------------

**PAR-ADJOURN**

బీహార్ లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ అంశంపై ప్రతిపక్ష ఎంపీల నిరసనతో లోక్‌సభ మధ్యాహ్నం 12 గంటల వరకు రాజ్యసభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడ్డాయి. లోక్‌సభ ఉదయం 11 గంటలకు సమావేశమైనప్పుడు, స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాల సమయాన్ని నిర్వహించడానికి ప్రయత్నించారు. కానీ బీహార్ లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ అంశంపై చర్చ కోరుతూ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడం ప్రారంభించారు. నిరసన తెలుపుతున్న సభ్యులు తమ సీట్లకు తిరిగి వెళ్లాలని, పార్లమెంటరీ నిబంధనలు, సంప్రదాయాలను పాటించాలని స్పీకర్ పదేపదే విజ్ఞప్తి చేశారు. గందరగోళం మధ్య గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రి మనోహర్ లాల్ - స్మార్ట్ సిటీస్ మిషన్ స్థితికి

సంబంధించిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. గందరగోళం కొనసాగడంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు.

రాజ్యసభలో కూడా ఇటువంటి పరిస్థితులే కనిపించాయి. ఉదయం 11 గంటలకు సభ సమావేశమైనప్పుడు డిప్యూటీ చైర్మన్ హరివంశ్ మాట్లాడుతూ, పలు అంశాలకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీల నుండి తనకు 25 వాయిదా నోటీసులు వచ్చాయని, అయితే ఆ నోటీసులను రూలింగ్ కారణంగా తిరస్కరించామని చెప్పారు. ప్రతిపక్ష సభ్యులు తమ సీట్లకు వెళ్లి సభ సజావుగా సాగడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అయినప్పటికి గందరగోళం కొనసాగడంతో డిప్యూటీ చైర్మన్ సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు.

**NSD**

---------------------------

**EC- VP NOTIFICATION**

ఉపరాష్ట్రపతి ఎన్నికకు నామినేషన్ దాఖలు చేయడానికి ఎన్నికల సంఘం ఈరోజు నోటిఫికేషన్ జారీ చేసింది. ఉపరాష్ట్రపతి పదవికి ఈ నెల 21 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు, సెప్టెంబర్ 9న ఎన్నిక జరుగుతుంది. గత నెలలో జగదీప్ ధంఖర్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో ఈ ఎన్నిక తప్పనిసరి అయింది. ఇది 17వ ఉపరాష్ట్రపతి ఎన్నిక. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ద్వారా ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 21లోపు తమ నామినేషన్లను దాఖలు చేయవచ్చు. నామినేషన్ల పరిశీలన ఈ నెల 22న జరుగుతుంది. ఉపసంహరణకు చివరి తేదీ ఈ నెల 25, ఓట్ల లెక్కింపు సెప్టెంబర్ 9న జరుగుతుంది.

**NSD**

---------------------------

**IMD - WEATHER**

ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్‌లలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 12 వరకు ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక,

బీహార్, జార్ఖండ్ లోని వివిధ ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తాయి. రాబోయే 7 రోజుల్లో దేశ ఈశాన్య తూర్పు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని IMD పేర్కొంది. ఇలా ఉండగా అరుణాచల్ ప్రదేశ్‌లో రేపు భారీ వర్షపాతం నమోదవుతుందని అక్కడ రెడ్ అలర్ట్ జారీ చేసిం. తమిళనాడు, కేరళ, మాహే, కోస్తా ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, రాయలసీమలలో శనివారం వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 11 వరకు కేరళ, కర్ణాటక, లక్షద్వీప్, మహారాష్ట్ర, గోవా తీరాల వెంబడి అరేబియా సముద్రంలోకి వెళ్లకుండా ఉండాలని మత్స్యకారులకు సూచించింది.

**NSD**

--------------------------

**పామాయిల్ సుంకం**

ముడి పామాయిల్ పై దిగుమతి సుంకాన్ని 27.5 శాతం నుంచి 16.5 శాతానికి తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తమ్మల నాగేశ్వరరావు, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కు విజ్ఞప్తి చేశారు. దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయం, రాష్ట్రంలోని ఆయిల్ పామ్ రైతుల ఆదాయంపై ప్రభావం చూపుతుందని వారు పేర్కొన్నారు.

**DESK**

-----------------------

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం ఒంటి గంటా 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

--------------------

**FUR REV PM - CENTENARY CONFERENCE**

Prime Minister Narendra Modi has said that India will never

compromise on the interests of its farmers, fishermen and dairy farmers. Addressing the M.S. Swaminathan Centenary International Conference in New Delhi today, Mr Modi emphasized that the welfare of farmers remains the utmost priority of his government. He said that the government is continuously working on increasing the income of farmers and reducing expenditure on farming. He highlighted that the government has recognised farmers' strength as the foundation of the nation's progress.

**(Byte - Narendra Modi)**

The Prime Minister highlighted that today India is the world's number one producer of milk, pulses, and jute. He said, last year, India recorded its highest-ever foodgrain production. He said, that Dr. Swaminathan led the movement to make India self-reliant in food production. Mr Modi said that he went beyond biodiversity and gave the visionary concept of bio-happiness. He added that Dr. Swaminathan is widely admired for his pioneering work in agricultural science. The Prime Minister noted that even today, his ideas and approach are visible in India's agriculture sector. The Prime Minister said, building on the legacy of food security, the next frontier for the country's agricultural scientists is ensuring nutritional security for all. He stressed on the need to develop as many varieties of climate-resilient crops and focus on heat-resistant crops.

**(Byte - Narendra Modi)**

The Prime Minister said the government got the opportunity to honour Professor Swaminathan with the Bharat Ratna. He highlighted that in the past ten years, the handloom sector has got a new identity and strength across the country.

**<><>ANUPAM/PHONE/DIPENDRA**

**EC- VP NOTIFICATION**

Election Commission today issued the notification for filing the nomination for the Vice-Presidential election. Nominations for the office of vice president can be filed till 21st of this month and election will be held on 9th of September.

**V/C - SAKLEN AKHTAR**

***The election is necessitated following resignation of Jagdeep Dhankhar from the post of Vice-President last month. This will be the 17th Vice Presidential election. The Vice-President is elected***

***by an Electoral College, which consists of the members of the Lok Sabha and Rajya Sabha. As per the notification, interested candidates can file their nominations by 21st of this month. The Scrutiny of the nominations will take place on the 22nd August while the last date of the withdrawal of candidature will be 25th of this month. The counting of the votes will be held on 9th September. SAKLEN AKHTAR AKASHVANI NEWS, DELHI.***

**PAR-ADJOURN**

The Lok Sabha has been adjourned till 12 noon, while the Rajya Sabha till 2:00 PM following opposition parties' uproar over various issues. When the Lok Sabha met at 11:00 AM, Speaker Om Birla tried to run the Question Hour but the opposition members started sloganeering demanding discussion on the Special Intensive Revision issue. He repeatedly appealed to the protesting members to go back to their seats, and to follow the parliamentary norms and traditions of the democracy. Amid the noisy scene, Housing and Urban Affairs Minister Manohar Lal replied to a question related to the status of Smart Cities Mission. As the noisy scenes continued, the Speaker adjourned the House till 12 noon.

Similar scenes were also witnessed in the Rajya Sabha. When the House assembled at 11 AM, Deputy Chairman Harivansh said that he had received 25 adjournment notices from different political parties relating to various issues but the notices were rejected citing ruling. He appealed to the opposition members to go back to their seats and allow the House to function. Harivansh said more than 51 hours have been lost due to continuous disruptions in the Rajya Sabha. He said that Zero Hours and Question Hours are for members, and requested members to allow the House to function. As the pandemonium continued, the Deputy Chairman adjourned the House till 2:00 PM.

**IMD - WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall over Uttarakhand and Uttar Pradesh today. Isolated heavy rainfall is likely to continue over Uttarakhand and Himachal Pradesh till 12th of this month. Heavy rainfall is likely over Karnataka, Bihar and Jharkhand. IMD said that heavy rainfall likely to continue over Northeast

and adjoining East India during next 7 days. Meanwhile, red alert has been issued for very heavy rainfall at isolated places over Arunachal Pradesh for tomorrow.

The weather agency further said that isolated heavy rainfall is expected over Tamil Nadu, Kerala, Mahe, Coastal Andhra Pradesh, Telangana and Rayalaseema till Saturday. Fishermen are advised to avoid venturing into the Arabian Sea along Kerala, Karnataka and Lakshadweep, Maharashtra and Goa coasts till 11th of this month.

**PREZ-HANDLOOM DAY**

President Droupadi Murmu will preside over the 11th National Handloom Day celebration in New Delhi today. The event, organized by the Ministry of Textiles, aims to honor India's vibrant handloom sector and its contribution to the country's rural economy and cultural identity. Approximately 650 weavers from across the country, foreign buyers, eminent personalities, exporters, and senior government officials will attend the function. Textile Minister Giriraj Singh, Minister of State for Textiles, Pabitra Margherita, and secretary of the Ministry of Textiles Neelam Shami Rao will be attending the function.

The celebration will include the presentation of prestigious awards, such as the Sant Kabir Handloom Award and National Handloom Award, to outstanding weavers who have made significant contributions to the sector's growth. The Sant Kabir Award carries a cash prize of 3.5 lakh rupees, while the National Handloom Award carries a cash prize of 2 lakh rupees.

India has reiterated its response against the United States additional tariff imposition saying that the actions are unfair, unjustified and unreasonable. This comes after US President Donald Trump imposed an additional tariff of 25 per cent on India. In a statement, the Ministry of External Affairs said that India will take all actions necessary to protect its national interests.